తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ సోమవారం 04-03-2024 పేజీల్-12

## బీజేపీలోకి మాజీ ఎమ్మెల్యే ఆరూరి!!

తెలంగాణలో గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగలనుంది. ఇప్పటికే పలువురు మాజీ ఎమ్మెల్యేలు, సిట్టింగ్ ఎంపీలు పార్టీకి గుడ్ బై చెప్పారు. తాజాగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ కారు పార్టీకి గుడ్ బై చెప్పనున్నట్లు సమాచారం. త్వరలో కమలం గూటికి చేరనున్నట్లు తెలుస్తోంది. వరంగల్ ఎంపీ టికెట్ కోసం కాషాయ కండువా కప్పుకోనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన ఆరూరి రమేశ్.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే ఆర్ నాగరాజు చేతిలో ఓటమి చవి చూశారు. 2014, 2018 ఎన్నికల్లో వర్ధన్నపేట

మిగతా 2లో..

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన ఎండ తీవ్రత..

### మార్చి ప్రారంభంలోనే మండిపోతున్న భానుడు



**తెలుగు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత పెరిగింది. మార్చి నెల ప్రారంభంలోనే భానుడు భగభగ మండిపోతున్నాడు. బెజవాడలో ఎండ తీవ్రత పెరిగింది. గతవారం రోజులుగా నిత్యం ఎండ తీవ్రత పెరుగుతూ వస్తోంది. ఐదు రోజుల క్రితం 33.6 డిగ్రీలు ఉన్న ఎండ.. ప్రస్తుతం ప్రతిరోజూ 35 డిగ్రీల కంటే ఎక్కువ ఎండ ఉండటంతో నగర వాసులు ఇబ్బంది పడుతున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. విజయవాడలో నేడు 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.**

తెలంగాణలోనూ అత్యధికంగా సిద్దిపేట, ములుగు, వనపర్తి జిల్లాల్లో 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. మరోవైపు రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కన్నా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈరోజు నుంచి గురువారం వరకు ఎండల తీవ్రత కొనసాగే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచించింది. ఈ వేసవిలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు నిపుణులు చెబుతున్నారు. భానుడి దెబ్బకు అనంతపురం జిల్లాలో

మిగతా 2లో..



# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

### పిల్లలకి పోలియో చుక్కలను వేసిన మంత్రి పొన్నం

పిల్లలకి పోలియో చుక్కలను వేసి, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చింతల్ బస్తీలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పొన్నం ప్రారంభిచారు. భారత దేశ ప్రజల సహకారంతో భారత ప్రభుత్వం 27 వ సారి పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ప్రజల సహకారం లేకపోతే ఈ కార్యక్రమం విజయవంతం కాదన్నారు. పోలియో రహిత దేశంగా మారిందంటే నిరంతర కార్యక్రమం వల్లే అన్నారు. హైదరాబాద్ లో 2007 తరువాత ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదన్నారు. దేశంలో 2011 తరువాత ఒక పోలియో కేసు కూడా రాలేదన్నారు. 2012 లో భారత దేశం పోలియో రహిత దేశంగా ప్రకటించ బడిందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 2800 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

మిగతా 2లో..

# సీఎంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు భేటీ

సీఎం రేవంత్‌రెడ్డితో మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే భేటీ అయ్యారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యమంత్రిని కలిశారు. ఫ్యామిలీతో కలిసి వెంకట్రావు సీఎం వద్దకు వెళ్లారు. వారి వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా ఉన్నారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీఎంను కోరారు. ఓ వినతి పత్రాన్ని సీఎం రేవంత్ రెడ్డికి తెల్లం వెంకట్రావు అందించారు. ఇంతకుముందు కూడా ఒకసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెల్లం వెంకట్రావు కలిశారు. ఎలక్షన్స్ రిజల్ట్ వచ్చిన వెంటనే రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. 3 నెలల వ్యవధిలోనే రెండోసారి సీఎంతో భేటీ కావడం ఆసక్తికరంగా మారింది.

మిగతా 2లో..



# డ్రగ్‌ఫ్రీ సిటిలో స్కూల్స్‌దే కీలకపాత్ర..!

### హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి

డ్రగ్ ఫ్రీ సిటిలో స్కూల్స్ దే కీలక పాత్ర అని హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాన్ని మూడు కమిషనరేట్ల పరిధిలోని స్కూల్ చిల్డ్రన్, పేరెంట్స్ కోసం ఏర్పాటు చేశామన్నారు. ఎంతో మంది మేధావులను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించింది గురువులే అన్నారు. నేను గతంలో చాలా వార్తలు చూశాను, డ్రగ్స్ ఇప్పుడు స్కూల్ పిల్లల వరకు చేరాయని అన్నారు. ఇది చాలా ఆందోళనకరమన్నారు. పాన్ డబ్బాలో కూడా



మిగతా 2లో..

# సీఎంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు భేటీ

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇప్పటికే చాలామంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వచ్చి కలిశారు. ఆ సమయంలో ఆ ఎమ్మెల్యేలు పార్టీ మారుతున్నారనే ప్రచారం జరిగింది. తొలుత ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని కలిశారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ముఖ్యమంత్రిని కలవడంపై తీవ్ర చర్చ జరిగింది. వారంతా పార్టీ మారతారని ప్రచారం జరిగింది. ఆ తర్వాత నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డితో భేటీపై వివరణ ఇచ్చుకున్నారు. తాము పార్టీ మారడం లేదని క్లారిటీ ఇచ్చారు. కేవలం నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించేందుకు సీఎంను కలిశామని చెప్పుకొచ్చారు. ఇటీవల మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కూడా సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. కొన్నిరోజుల క్రితం రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రిని కలిశారు. ఆ సమయంలో కూడా ఆయన కాంగ్రెస్ లో చేరుతున్నారనే ప్రచారం జరిగింది. ఇప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఒకే ఒక్క ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.. రెండోసారి సీఎం రేవంత్ రెడ్డిని కలవడం ఆసక్తికరంగా మారింది.

# డ్రగ్‌ఫ్రీ సిటిలో స్కూల్స్‌దే కీలకపాత్ర..!

మొదటిపేజీ తరువాయి..

ఇప్పుడు దొరికేంత పరిస్థితి వచ్చిందన్నారు. అర్బన్ ఏరియాలలోనే కాదు రూరల్ ఏరియాలలోకి పాకిందని తెలిపారు. దేశం మొత్తం మీద ప్రభావం చూపిస్తుందన్నారు. డ్రగ్స్ లావాదేవీల నుండి వచ్చే డబ్బును టెర్రరిజంకు వాడుతున్నారని, డ్రగ్ ఫ్రీ సిటిలో స్కూల్స్ దే కీలక పాత్ర అని తెలిపారు. విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు సమాజంలో ఎదురయ్యే మంచి, చెడులను వివరించాలని అన్నారు. స్టూడెంట్ ను కమర్షియల్ ప్రొడక్ట్ గా కాకుండా బాధ్యాతాయుతమైన పౌరుడిగా స్కూల్స్ తీర్చిదిద్దాలన్నారు. ఎడ్యుకేషన్ అకాడమిక్ పర్ఫార్మెన్స్ పైనే దృష్టి సారించొద్దన్నారు. యాంటీ డ్రగ్ కిమిటీలను స్కూల్స్ లో ఏర్పాటు చేసుకోవాలన్నారు. టీచింగ్ స్టాఫ్ తో పాటు నాన్ టీచింగ్ స్టాఫ్ తో యాంటీ డ్రగ్ కమిటిని ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులను చైతన్యవంతులను చేయాలని తెలిపారు. చాక్లెట్ల రూపంలో ఇటీవల.కాలంలో నగర శివార్లలో అమ్ముతుండటం చూశామని, వీటిపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని అన్నారు.స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన మాట్లాడుతూ.. ఇలాంటి సందర్భం వస్తుందని నేను ఎప్పుడు అనుకోలేదన్నారు. చెడు వ్యసనాలకు పిల్లలు బానిసలుగా మారితే ఏ పేరెంట్స్ గుండె తట్టుకోలేదన్నారు. ప్రైవేటు పాఠశాలలో చెడు వ్యసనాలకు అలవాటు.పడ్డ పిల్లలకు.సంబంధించిన కేసులు ఉన్నాయన్నారు. ఇప్పుడు ప్రభుత్వ పాఠాశాలల వరకు చేరిందని తెలిపారు. చాక్లెట్ల రూపంలో పిల్లలకు డ్రగ్స్ అలవాటు చేస్తున్నారని, పిల్లలు చెడ్డదారిలో పడుతున్నారంటే సమాజం బాధ్యత అన్నారు. హైదరాబాద్ లో చాలా సులభంగా డ్రగ్స్ దొరుకుతున్నాయని, ప్రైవేట్ స్కూల్ టీచర్లు విద్యార్థుల పట్ల ఎలా ప్రవర్తిస్తున్నారో చూడాలన్నారు. క్లాస్ రూమ్ లలో టీచర్లదే కీలక పాత్ర అన్నారు. ఇప్పుడు ఉన్న సమస్యను పరిష్కరించేందుకు పోరాడాలి తప్ప తప్పించుకోవద్దని సూచించారు. మరోవైపు 21 ఏళ్ళలోపు వాళ్ళకు మద్యం అమ్మకూడదు కాని ఎవరు పట్టించుకుంటున్నారని యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య మండిపడ్డారు. హైదరాబాద్ సిటీ కమిషనరేట్ లో నేడు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. వరుసగా నమోదవుతున్న డ్రగ్స్ కేసుల నేపథ్యంలో పోలీసుల అలెర్ట్ అయ్యారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు డ్రగ్స్ భూతం పై అవగాహన కల్పించారు పోలీసులు. నార్కో టెర్రరిజం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్ ఫ్రీ హైదరాబాద్ లో భాగంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సెమినార్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో.. ముఖ్య అతిథిగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి బుర్ర వెంకటేశం, యాం టీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్న విద్యాశాఖ అధికారులు, పోలీసు సిబ్బంది, పలు స్కూల్, కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం టీఎస్ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ.. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడుతున్న వారి సినిమాలు చూడకూడదని సూచించారు. అలాంటి సినిమాలాను ఎంకరేజ్ చేయొద్దని అన్నారు. పిల్లలకు డబ్బులు ఇచ్చి పేరెంట్స్ చెడగొడుతున్నారని తెలిపారు. చదువుల్లోనే పిల్లలను మానసికంగా ఒత్తిళ్ళకు గురి చేస్తున్నారని, గ్రేడ్ ల పరంగానే ప్రపంచం లేదు, ఈ విషయం గుర్తించుకోవాలన్నారు. పిల్లలు చెడిపోతున్నారంటే ఎవరిది బాధ్యత పేరెంట్స్‌దా? టీచర్స్ దా? పిల్లలదా? పోలీసులదా? అని ప్రశ్నించారు. 21 ఏళ్ళలోపు వాళ్ళకు మద్యం అమ్మకూడదు కాని ఎవరు పట్టించుకుంటున్నారని మండపడ్డారు. పిల్లల మానసిక స్తితిని పేరెంట్స్, టీచర్స్ గుర్తించకపోతే ఎవరు గుర్తిస్తారని తెలిపారు. పిలల్లను ఒక మంచి మనిషిగా తీర్చిదిద్దాలని సూచించారు. పిల్లలను నిరుత్సాహ పరచకండి, ఉత్సాహ పరచాలని తెలిపారు. ఇంట్లో పరిస్తితుల కారణంగా టీనేజ్ వయ-స్సులోనే డ్రగ్స్ వైపు ఎందుకు బానిసలుగా మారుతున్నారని, ఇటీవల కాలంలో పిల్లలు తమ బాల్యాన్ని కోల్పోతున్నారని అన్నారు. ఈ విషయాన్ని ఎవరు గుర్తించడం లేదని, జీవితంలో అత్యున్నత స్థానంలో ఉన్న వారు సైతం డ్రగ్స్ బారిన పడుతున్నారని తెలిపారు.

## విద్యా, ఆరోగ్య రక్షణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**కాంగ్రెస్ వార్ రూమ్ చైర్మన్ మల్లాది పవన్**

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్□లోని గాంధీ సెంటీనరి హాల్లో జరిగిన సామాజిక సంస్థలు, ప్రజా సంఘాలు, నిరుద్యోగ ప్రతినిధులు, విద్యార్థి నాయకుల అధ్వర్యంలో "ప్రజలు ఈ ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారు" అనే అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించబడింది. కాంగ్రెస్ వార్ రూమ్ చైర్మన్ మల్లాది పవన్ నేతృత్వంలో, డా. రియాజ్ సమన్వయంతో సాగిన ఈ సమావేశంలో మల్లాది పవన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల అభిప్రాయాలని సేకరించి ప్రభుత్వ సేవలను మరింత మెరుగ్గా అందజేయడం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పీసీసీ ఇంచార్జీ సెక్రటరీ దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం వర్ధిల్లినప్పుడు మాత్రమే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని.. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉ ందన్నారు. అందుకోసమే ప్రజలు ఏం కోరుకుంటున్నారు అనే అంశం మీద చర్చాగోష్టి నిర్వహించినట్లుగా చెప్పారు. నియంతృత్వం ఎప్పుడు కూడా ప్రజలకు న్యాయం చేయదని స్వేచ్ఛభరితమైన ప్రజాస్వామ్యం మాత్రమే ప్రజలకు న్యాయం చేకూరుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజా సంఘాల పాత్ర ఎంతో ఉందని.. వారి సమస్యల కోసం ఎప్పుడైనా నన్ను కలవచ్చని వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయం చేయడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉ ంటానని అన్నారు. పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా నిరుద్యోగులకు న్యాయం చేస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగులు, వివిధ సామాజిక సంస్థల బాధ్యులు చెప్పిన విషయాలు, ఇచ్చిన వినతిపత్రాలను స్వీకరించారు. వాటిని ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకు వెళతానని, ఒక పార్టీ ప్రతినిధిగా ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

బస్ స్టాప్ లలో, హాస్పిటల్ లు, 85 ట్రాన్సిట్ పాయింట్స్ ,123 మొబైల్ బృందాల ద్వారా ఈ కార్యక్రమం నడు-స్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు ఈనెల 4,5,6 తేదీల్లో 11 వేల మంది సిబ్బంది హైదరాబాద్ లో ఇంటింటికీ తిరుగుతున్నారని తెలిపారు. సరోజినీ, నిలోఫర్, ఎంజీఎం హాస్పిటల్ లు డెవలప్ చేయాలని ఎమ్మెల్యే కోరారు. త్వరలోనే ఆ హాస్పిటల్ లని సందర్శిస్తా అన్నారు. సమస్యలు తెలుసుకొని పరిష్కారం అయ్యేలా చూస్తా అన్నారు. మా ప్రభుత్వం వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆరోగ్యం ఉంటే అన్నిటి కంటే మహా భాగ్యమన్నారు. అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పిల్లలందరినీ చాలా జాగ్రత్తగా చూసుకోవాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన ఎండ తీవ్రత..

మొదటిపేజీ తరువాయి..

ఎండలు మండిపోతున్నాయి.రాయలసీమలోనే అత్యధికంగా జిల్లాలో ఉష్టోగ్రతలు నమోదు అవుతున్నాయి%ా%ఒక వైపు ఎండలు..మరో వైపు వడగాల్పులతో మధ్యాహ్నం అయిందంటే ప్రజలు బయటకు రాని పరిస్థితి నెలకొంది..మరో ఐదు రోజులు పాటు ఉష్టోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు..ఎండలు ఉపశమనం పొందటానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలిని ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు.తెలుగు రాష్ట్రాలలో ఎండలు క్రమేపీ ముదురుతున్నాయి. ఏపీలో 38 డిగ్రీల పగటి ఉ ష్ణోగ్రతల నమోదవ్వగా.. ఉక్కపోత ఎక్కువైంది పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు మధ్య తేడా తగ్గిపోవడంతో మార్చి మొదటి వారంలోనే ఇబ్బందికరమైన వాతావరణం కనిపిస్తోంది. వచ్చే మూడు నెలలు ఎండలు మరింత మండిపోవడం ఖాయం అని జనం భయపడుతున్నారు.



# బీజేపీలోకి మాజీ ఎమ్మెల్యే ఆరూరి!!

మొదటిపేజీ తరువాయి..

నుంచి పోటీ చేసిన ఆరూరి రమేశ్ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2018 ఎన్నికల్లో తెలంగాణ జన సమితి అభ్యర్థిపై 99 వేల 240 ఓట్ల రికార్డు మెజార్టీతో ఘనవిజయం సాధించారు. కాగా మొన్నటి ఎన్నికల్లో ఓటమి చవిచూసిన రమేశ్ వరంగల్ ఎంపీ సీటును ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ నుంచి తనకు ఆ సీటు రాదేమోనని కాషాయ గూటికి చేరనున్నట్లు సమాచారం. వరంగల్ ఎంపీ స్థానం ఎస్సీ రిజర్వుడు కావడంతో బీజేపీ తనకు ఆ సీటు ఇస్తుందనే ఆశాభావంతో పార్టీ మారతారని తెలుస్తోంది.పార్టీ మారుతున్న సమాచారం రావడంతో గులాబీ నేతలు అలెర్టయ్యారు.

రమేశ్‌ను బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు. ముందుగా ఆ పనిని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఇచ్చినట్లు సమాచారం.

కడియం అందుకు సుముఖంగా లేకపోవడంతో రమేశ్‌ను బుజ్జగించడానికి కారు పార్టీ.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను రంగంలోకి దించిందని తెలుస్తోంది.

సారయ్య బుజ్జగించినా ఫలితం దక్కలేదని సమాచారం. పార్టీలో తగిన ప్రాధాన్యత లేదని, పార్టీని వీడేందుకే రమేశ్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా వర్ధన్నపేట మున్సిపాలిటీకి చెందిన 15 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో వర్ధన్నపేటతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి.



# బీడి కమిషన్ దార్ల సమస్యల పరిష్కారం కోసం కృషి

– హెచ్ఎంఎస్ నేత ఇదారి మల్లేశం




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** హిందూ మజ్దూర్ సభ (హెచ్ ఎంఎస్) తెలంగాణ రాష్ట్ర బీడీ కమిషన్ దార్ల సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలోని హెచ్ ఎం ఎస్ సిద్దిపేట జిల్లా కార్యాలయంలో జరిగింది. వివిధ బీడీ కంపెనీల కమిషన్ దారుల యొక్క అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని ఆల్ బీడీ కమిషన్ దారుల సమావేశం బీడీ కమిషన్ దారుల గౌరవ అధ్యక్షులు ఇదారి మల్లేశం మాట్లాడుతూ బీడీ కమిషన్ దారుల యొక్క అగ్రిమెంట్ మార్చి 31 కి ముగుస్తుందని, కావున రాబోవు రోజులలో నూతన అగ్రిమెంట్ విషయం గురించి ఈరోజు కమిషన్ దారుల ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో బీడీ కమిషన్ దారులందరూ ప్రస్తుతము బీడీ కార్మికులకు వెయ్యి బీడీలకు ఇస్తున్నటువంటి కూలీ రేటులో 25% మా కమిషన్ దారులకు కమిషన్ ఇవ్వాలని కమిషన్ దారులందరూ ఏ అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బీడీ కమిషనర్లు అందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. బీడి కంపెనీ యజమాన్యాలు కార్మికులకు ఇస్తున్నటువంటి తునికాకు విషయం కూడా నాసిరకంగా ఉందని నాణ్యమైన తునికాకు సరఫరా చేయాలని కూడా చర్చించినట్లు తెలిపారు. త్వరలోనే నిజామాబాదులోని ది బీడీ కంపెనీ మ్యానుఫ్యాక్చర్ అండ్ టొబాకో యజమాన్యానికి పై సమస్యల పరిష్కారం కొరకై నోటీసు ఇవ్వడం కూడా జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ సిద్దిపేట జిల్లా బీడీ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కార్యదర్శి ఇదారి లక్ష్మణ్, బీడీ కమిషన్ దారులు నిజాంపేట్, దుబ్బాక, ధర్మారం, బచ్చన్నపేట, సిద్దిపేట, రుద్రారం దేశ బీడీ కంపెనీ కమిషన్ దారులు మరియు ఎం ఎస్ లంగర్ బీడీ కంపెనీ, భాష బీడీ కంపెనీ కమిషన్ దారులు తిరుపతి గౌడ్, బిక్షపతి మాధవరెడ్డి, సత్యనారాయణ, మాధవరావు, జ్ఞానేశ్వర్, పెంటయ్య, ఇందూరు సత్యం, నర్సింలు, ఆంజనేయులు, భూమేష్ ,నారా గౌడ్, సుధాకర్, పాల్గొన్నారు.

# నిండు జీవితానికి పోలియో రెండు చుక్కలు

– పోలియో మహమ్మారిని తరిమికొట్టాలి – ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్



**రాయపోల్ మార్చి 03 (ప్రజా జ్యోతి).** నేటి పిల్లలే రేపటి భావిభారత పౌరులనీ, 5 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని, ఆరోగ్యవంతమైన జీవితానికి రెండు చుక్కలు తప్పనిసరనీ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యమై అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. రాయపోల్ మండల కేంద్రంలోని గ్రామ చావిడి వద్ద కమ్యూనిటీ హాల్ వద్ద ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ పోలియో మహమ్మారిని సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని మొదటిరోజు ఎవరైనా వేయించకుంటే రెండవ రోజు ఏఎన్ఎం, ఆశ వర్కర్ హెల్త్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలను అందజేస్తారని తెలిపారు. తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు సహకరించి పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. రాయపోల్ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ బల్ల మహారాజ్ ,ఏఎన్ఎం మాధవి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్ రెడ్డి, ఆయుష్ ఫార్మసిస్ట్ బ్యాగరిలింగం గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్,అంగన్వాడి టీచర్లు రేఖ ,ఆగమ్మ ,పద్మ, జయ ,ఆశ వర్కర్లు యాదమ్మ, భాగ్యలక్ష్మి, రజిత, మాజీ వార్డు సభ్యులు గల్వ దయాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జగదేవపూర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

**సిద్దిపేట (జగదేవపూర్) ప్రజాజ్యోతి:** జగదేవపుర్ పట్టణ కాంగ్రెస్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సర్పంచ్ కొత్త శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షులుగా కొత్త నర్సింహారెడ్డి ఉప అధ్యక్షులుగా పేర్ల వెంకటేష్ , జగదేవపుర్ పట్టణ కాంగ్రెస్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సర్పంచ్ కొత్త శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షులుగా కొత్త నర్సింహారెడ్డి ఉప అధ్యక్షులుగా పేర్ల వెంకటేష్ , రాచకొండ శ్రీరాములు జనరల్ సెక్రటరీగా బింగి నర్సింలు సోషల్ మీడియా కన్వీనర్గా సూరమ్మగారి రాఘవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దండే వెంకటేష్, ఉపాధ్యక్షులుగా రాచకొండ మహేష్, జిడిపల్లి సాయి, బీసీపట్టణాధ్యక్షులుగా పాములపర్తి నర్సింలు, ఉపాధ్యక్షులుగా ఎర్ర సత్యం, కొంపల్లి నర్సింలు, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా దోమ ఐలయ్య, ఉపాధ్యక్షులు మచ్చ బిక్షపతి, బైద్ల చిరంజీవి, మైనారిటీ అధ్యక్షులుగా ఖలేమ్(చంద్) ఉపాధ్యక్షులుగా అమినొద్దిన్ దస్తగిరి తదితరులను ఎన్నుకున్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ పాండు గౌడ్, జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం



**మర్కూక్ ప్రజాజ్యోతి 03** మర్కూక్ మండల కేంద్రంలో మరియు పాములపర్తి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ పాండు గౌడ్ , జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, మాజీ సర్పంచ్లు తిరుమల్ రెడ్డి, బబ్బురు మల్లేశం ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో నివారణ కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు ఎన్ని పనులు ఉన్నా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం మరువద్దని, నిండు జీవితానికి రెండు చుక్కలు దోహదపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్, సామాజిక కార్యకర్త బాలకృష్ణ గౌడ్,నాయకులు, డాక్టర్లు, ఏఎన్ఎం లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభం



**హుస్నాబాద్, మార్చి 03 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు పట్టణంలోని ప్రతి బిడ్డకు 5 సంవత్సరాల లోపు వారికి పోలియో చుక్కలు వేయిద్దాం అంగవైకాలాన్ని ఎదుర్కొనే మార్గం ఎంచుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ పట్టణకాంగ్రెస్ నాయకులు టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, 17వ వార్డు కౌన్సిలర్ వల్లపు రాజు, పిల్లి తిరుపతి, సావుల రాజయ్య, గడిపే రమాదేవి, బోనగిరి రజిత, కమలమ్మ, పెరుమాండ్ల నర్సా గౌడ్, లౌడియా బిక్య నాయక్, కేశవేణి రమేష్, గడిపే బాలు, రామస్వామి, బూరుగు కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేయించండి



**సిద్దిపేట (జగదేవపూర్)ప్రజాజ్యోతి :** ఐదేళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని ఎంపీపీ బాలేశం గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రము లోనీ గాంధీ చౌరస్తా వద్ద పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాలేశం గౌడ్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు, పోలియో అని అన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఉదయం 7 గంటలకు మొదలై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బూత్లలో ప్రజలు తప్పకుండా తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ప్రాంతాల్లో ఉన్న చిన్నారుల్లో ఏ ఒక్కరూ మిగిలిపోకుండా పోలియో చుక్కలు వేయాలని అన్నారు. ఇంటింటికి తిరిగి మిగిలిపోయిన చిన్నారులకు కూడా చుక్కల మందు వేయాలని మండల వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి.కో ఆప్షన్ ఎక్బల్..మండల వైద్యాధికారులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర దేవాలయం నిర్మాణానికి ప్రజలందరూ కలిసి రావాలి

– మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య

**హుస్నాబాద్, మార్చి 03 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని శివాలయం వీధిలో నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర దేవాలయ నిర్మాణానికి పట్టణ ప్రజలందరూ కలిసి రావాలని, ఆలయం పూర్తి చేసేందుకు అందరూ సహాయ సహకారాలు అందించాలని, ఈ భగవత్ కార్యక్రమానికి అందరూ సిద్ధమై కలిసి వస్తే ఆ వేంకటేశ్వర దేవుడి దీవెనలు ప్రతినిత్యం మనకు ఉంటాయని హుస్నాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య అన్నారు. శ్రీ వేంకటేశ్వర దేవాలయ నిర్మాణ స్థలంలో బోర్ పాయింట్ ను పెద్దలు మంతెన ప్రభాకర్ రావు , లింగారావు, వీర సోమయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి, దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు వరయోగుల మురళీధర్ స్వామి, సభ్యుల తోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాధవయ్య, వరయోగుల సుదర్శన్ స్వామి, ముప్పిడి రాజిరెడ్డి, ఒంటెల రాజు, బత్తుల శంకర్ బాబు, ముసుకుల రామ్ రెడ్డి, వరయోగుల అనంతస్వామి, వరయోగుల ప్రశాంత్, తదితరులు ఉన్నారు.



# కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా బండి సంజయ్

– నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సంబరాలు



**హుస్నాబాద్, మార్చి 03 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ఎంపి బండి సంజయ్ ని బిజెపి అధిష్టానం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండల అమ్మనగుర్తి గ్రామంలో ప్రజాహిత యాత్ర చేస్తున్న ఎంపీ బండి సంజయ్ ని హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకుడు, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయి తినిపించారు. హుస్నాబాద్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో మరోసారి కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ని గెలిపించుకుంటామని బొమ్మ శ్రీరామ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ లేని దేశాన్ని ఊహించుకోలేమని, కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు.–

# కడ్పల్ అంగన్వాడీ కేంద్రంలో పోలియో చుక్కలు



**సిర్గాపూర్ మార్చ్ 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం నాడు 3 సంవత్సరాలు నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కల కార్యాక్రమాన్ని ప్రారంభించరు. ఇందులో ఏఎన్ఎం స్వరూప రెండు కేంద్రాలల్లో నిర్వహించారు.గ్రామ పంచాయితీలో ఏఎన్ఎం స్వరూప పిల్లలను పోలియో చుక్కలు వెయ్యడం జరిగింది. రెండవ కేంద్రం అంగన్వాడీలో ఆశవర్కర్ కె.అంబిక, సరిత మరియు అంగన్వాడీ టీచర్లు బి.శ్రీలత, అనిత సైతం 3నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో వేశారు.

### అంగన్వాడి ఉద్యోగులను

# ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: చిరంజీవి



**నారాయణ్ ఖేడ్ నియోజకవర్గం మార్చ్ 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలో ఏఐటీయూసీ నాయకుడు చిరంజీవి ఓ ప్రకటనలో మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో అంగన్వాడి సెంటర్లు నిర్మించాలి. అంగన్వాడీ భవనాలు కేటాయించాలని అన్నారు.అంగన్వాడి కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. గత 45 సంవత్సరాలుగా పేద పిల్లలకు ప్రజలకు సేవలు అందిస్తున్న అంగన్వాడీ టీచర్లను, ఆయామ్మలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని చేరంజీవి డిమాండ్ చేశారు. కనీస జీతం 26 వేల రూపాయలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని అన్నారు. పని భారం తగ్గించాలని ఐసిడిఎస్ పనిని మాత్రమే చేయించాలని అన్నారు. పెండింగ్ బిల్లులు జీతాలను చెల్లించాలని అన్నారు. ప్రతినెల 1వ తేదీన అంగన్వాడీ టీచర్లకు, ఆయమ్మలకు వేతనాలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం..!



**కోహెడ, మార్చి 03 (ప్రజా జ్యోతి)** పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని గుండారెడ్డి పల్లె కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాప రాజిరెడ్డి అన్నారు. కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 0–5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుటలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా మాత నల్ల పోచమ్మ బోనాలు

– గౌడ సంఘం ఆధ్వర్యంలో శివ సత్తుల పూనకలు





**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో పసుపులేరు ఒడ్డున ఉన్న శ్రీ మాత రేణుక ఎల్లమ్మ 30వ వార్షికోత్సవం ను పురస్కరించుకుని ఆదివారం ఆటోనగర్ లో గల మాత నల్లపోచమ్మ ,గట్టమ్మకు,ముత్యాల మ్మకు, బొరంచమ్మకు మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఊరేగింపు నవాపేట్, పిట్లంబేస్, ఫతేనగర్, దయరా, నర్సఖేడ్ ,కొలిగడ్డ, వెంకట్రావు నగర్, ఆయా ప్రాం తల నుంచి వచ్చిన మహిళలు అమ్మవారికి బోనాలుసమర్పించారు .అంతకు ముందు మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం తో పాటు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో లో రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సురేందర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది కృష్ణ గౌడ్, సం ఘం నాయకులు నాగరాజు గౌడ్, నర్సింలు గౌడ్, ముత్యం గౌడ్, అశోక్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, వెం కట్ గౌడ్, కృష్ణ గౌడ్, నాగభూషణం పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

– పోలియోపై విజయం సాధిద్దాం

– హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకట్



**హుస్నాబాద్, మార్చి 03 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శివాజీ నగర్ లో ఆదివారం పల్స్ పోలియో కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలతో పోలియోపై విజయం సాధిద్దామని అన్నారు. 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని తెలిపారు. పట్టణంలో పల్స్ పోలియో సెంటర్లలో 5 సంవత్సరాలలోపు పిల్లలకు ప్రతి ఒక్కరు పల్స్ పోలియో వేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు బోజురమ దేవి, వాల సుప్రజా నవీన్ రావు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్ రెడ్డి, యండి అయూబ్, బొజు రవీందర్, డిఎంహెచ్వో డాక్టర్ ప్రభాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నికిత, హెచ్ఇఓ సాంబయ్య, సూపర్వైజర్ కనుకయ్య, ఎల్ఎంహెచ్ పి దినకర్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పిల్లలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

– ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్

– నందిగామ పిహెచ్సి సెంటర్‌లో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన ఎంపీపీ

**కొత్తూరు మార్చి 03 (ప్రజా జ్యోతి)** నిండు జీవితానికి రెండు చుక్కలు నినాదంతో పోలియో మహమ్మారి నుంచి చిన్నారులను కాపాడేందుకు ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం నందిగామ మండలంలో పిహెచ్సి సెంటర్ లో చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలియో నియంత్రణకి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దొంగతనం కేసును చేధించిన పోలీసులు

## – పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్సై రఘుపతి

**రాయపోల్ మార్చి 3 ప్రజా జ్యోతి** రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపోల్ గ్రామంలో తుప్పతి కల్లూరి లక్ష్మి ఫిబ్రవరి 28న సాయంత్రం తన బంధువుల ఇంటిలో పెళ్లి ఉందన్ని పాములపర్తికి వెళ్ళగా అదే రోజు రాత్రి పూట ఆమె ఇంటిలో దొంగలు పడినారనే విషయం చుట్టుపక్కల వాళ్ల ద్వారా తెలుసుకున్న లక్ష్మి రాయపోల్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు. చేసింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువా తాళం పగులగొట్టి, వస్తువులన్ని చిందర వందర చేసి, వక్కనే ఉన్న మట్టి కుండలో దాచుకున్న 60,000/- మరియు 50 తులాల వెండి, కాళ్ళ కడియాలు దొంగిలించుకొని పోయారని ఈ విషయంపై కేసు నమోదు చేసిన రాయపోల్ పోలీసులు కేసు విచారణలో భాగంగా రాయపోల్ గ్రామానికి చెందిన తుప్పతి కనకయ్య, కుమ్మరి లింగం ఇద్దరు దొంగతనం చేసినారని గుర్తించి, వారిని అరెస్టు చేసి, వారి నుండి 32,000/- నగదు మరియు 50 తులాల వెండి కాళ్ళ కడాలు స్వాధీన పరుచుకోని నిందితులు ఇద్దరిని ఆదివారం గజ్వేల్ పోలీసు కోర్టులో హాజరు పరిచి మెజిస్ట్రేట్ నిందితులిద్దరికీ జ్యుడిషియల్ రిమాండు విధించగా జైలుకు పంపించడం జరిగిందని రాయపోల్ సబ్ ఇన్స్పెక్టర్ రఘుపతి పేర్కొన్నారు.




# కీర్తి శేషులు గురుబ్రహ్మ శ్రీసతీష్ నాయర్ స్వామీకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శంకర్

## – మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి తదితరుల నివాళి





**కొత్తూరు మార్చి 03 (ప్రజా జ్యోతి)** అయ్యప్ప భక్త సమాజానికి ఎనలేని సేవలు అందించిన కీర్తి శేషులు గురుబ్రహ్మ శ్రీ సతీష్ నాయర్ స్వామీ దశ దిన ఖర్మ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఆదివారం స్వామి స్వగృహంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ తో పాటు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి తదితరుల నివాళి అర్పించారు. కీర్తి శేషులు గురుబ్రహ్మ శ్రీ సతీష్ నాయర్ స్వామీ సేవలను స్మరించుకోన్నారు.

# చుక్కల మందుతో చక్కని జీవితం

## – మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్





**కొత్తూరు మార్చి 03 (ప్రజా జ్యోతి)** రెండు చుక్కల పోలియో డ్రాప్స్ వేస్తే చిన్నారులకు చక్కని జీవితాన్ని అందించొచ్చని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ లోని ఎనిమిదో వార్డులో ఆదివారం చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ చిన్నారులు అంగవైకల్యం నుంచి విముక్తి పొందాలంటే తప్పనిసరిగా పల్స్ పోలియో వేయాలని సూచించారు. ఇప్పుడే పుట్టిన పిల్లలనుంచి ఐదేళ్ల లోపు వారందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో డ్రాప్స్ వేయాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు

# పెంజర్లలో వైభవంగా మల్లన్న బోనాలు

## – హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
## – పాల్గొన్న జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్
## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ



**కొత్తూరు మార్చి 03 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో మల్లన్న బోనాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉదయం నుంచి భక్తులు పోసిన బోనాలను తలపై పెట్టుకుని సామూహికంగా గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి మల్లన్న దేవునికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవీందర్ రెడ్డి,కళ్లెం నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య,దేశాల భీమయ్య,వనం బాలరాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శతమానం భవతి.. ఆయుష్మాన్ భవ "విశాల"..

## – స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ
## – విశాలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్,.మాజీఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులు




**కొత్తూరు మార్చి 03 (ప్రజా జ్యోతి)** శతమానంభవతి.. ఆయుష్మాన్ భవ అంటూ రంగారెడ్డి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డిని కానుక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే శ్రీ ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు ఆశీర్వదించారు. అనంతరం ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎఫ్.సి.ఎన్ ఫౌండేషన్ లో అనాథ వృద్ధులకు అన్న వితరణ చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి వృద్ధులకు స్వయంగా అన్నం వడ్డించారు.



# పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

## – కారోబార్ శ్రీను నాయక్



**నందిగామ, మార్చి 03 (ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని చాకలిదాన్ని గుట్టలో ఆదివారం పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కారోబార్ శ్రీను నాయక్ కుమారుడు దేహన్ష్ నాయక్ కు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిండు జీవితానికి రెండు చుక్కలు చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని అన్నారు. పోలియో కేంద్రాల వద్ద ప్రతి చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయాలని కోరారు.

# పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించండి

## – కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జివిఆర్

**కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో మార్చ్ 3నుండి 5వరకు కొనసాగుతుదాంతో ఇందులో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్, దయారుగుడాలో జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు హాజరై చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గం లోని 5సంవత్సరాలలోపు చిన్నారులందరికి తల్లితండ్రులు శ్రద్ధ తీసుకోని పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమం ఈనెల 5వరకు కొనసాగుతుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మేకల సుదర్శన్, కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, జక్కుల వినయ్, భాను, వెంకటేష్, చందన స్వప్న పాల్గొన్నారు.



## 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించలి

– పాపిరెడ్డి నగర్ కాంటేస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి



**కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డి నగర్ లోని శ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన పాపిరెడ్డి నగర్ కాంటేస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజనరసింహ రెడ్డి,వెంకట్ రెడ్డి,అక్కి రెడ్డి,బాలనర్సయ్య,దశరథ్,లక్ష్మణ్ మేస్త్రి,దేవేందర్ రెడ్డి,అంగన్వాడీ రజనీ,శకుంతల, ఆశావర్కర్లు అపర్ణ, సరిత తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి..!

– షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, మార్చి 03 (ప్రజాజ్యోతి):** యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం నందిగామ మండల పరిధిలోని చేగుర్ గ్రామంలో ప్రీమియర్ లీగ్ సీజన్ 10 క్రికెట్ టోర్నమెంట్ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## రూపే ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో కాలికట్ హీరోస్ ముందంజ



**హైదరాబాద్, మార్చి 03 (ప్రజా జ్యోతి) :** చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన రూపే ప్రైమ్ వాలీబాల్ లీగ్ మూడో సీజన్‌లో మ్యాచ్‌లో కాలికట్ హీరోస్ జట్టు 15-13, 18-16, 16-14తో వరుస సెట్లలో హైదరాబాద్ బ్లాక్ హాక్స్‌ను ఓడించిందని నిర్వాహకులు ఆదివారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గత మ్యాచ్‌లో ముంబై చేతిలో పరాజయం నుంచి బయటపడిన కాలికట్ 8 పాయింట్లతో టాప్ ప్లేస్‌కు దూసుకొచ్చిందన్నారు. ఆ జట్టు ఆటగాడు చిరాగ్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడని తెలిపారు. హైదరాబాద్‌కు ప్రారంభ లైనప్‌లో తన ఎంపికకు న్యాయం చేస్తూ సాహిల్ కుమార్ తొలుత మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ, జెరోమ్ వినీత్ పవర్‌ఫుల్ షాట్లతో కాలికట్ జట్టుకు ఉత్సాహం చేకూర్చాడన్నారు. అదే సమయంలో మోహన్ ఉక్రపాండియన్ పాస్‌లతో మధ్యలో వికాస్ మాన్ ఎదురుదాడి చేసినప్పుడు బ్లాక్ హాక్స్ ఆటగాళ్లు స్టెఫాన్ కోవాసెవిక్, సాహిల్, ప్రిన్స్ అద్భుతమైన బ్లాకింగ్‌తో ప్రత్యర్థిని అడ్డుకునే ప్రయత్నం చేశారని, అయితే, చిరాగ్ యాదవ్ కూడా ఎదురుదాడి చేయడంతో తొలి సెట్‌లో నెగ్గిన కాలికట్ ముందంజ వేసిందన్నారు.

## పోలియో చుక్కలు వేయిద్దాం

# పోలియో రహిత సమాజానికి పాటుపడదాం

– పాపి రెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరు తమ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజానికి పాటుపడాలని పాపి రెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని శ్రీ వీరాంజనేయ శివాయ ప్రాంగణంలో, బస్తీ దవాఖానాలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి చిన్నపిల్లలకి పోలియో చుక్కలు వేశారు. ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ అంజని. అనంతరం ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు చాలని, పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్యకర భవిష్యత్తుకిచ్చే భరోసా అని, తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి చిన్నారుల జీవితాలలో వెలుగును నింపడని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ వర్కర్స్ సంగీత ఆశా వర్కర్స్ సబితా విజయలక్ష్మి, శ్రీలత, ఆర్ భగవంతు రెడ్డి, నరసింహులు ముదిరాజ్, ఏ భూపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కిరణ్ కుమార్, దశరథ్, కొండూరు యాదగిరి, మహేష్, వీరన్న, అపర్ణ, సరిత, శకుంతల, రజిని తదితరులు పాల్గొన్నారు.

## 5 సంవత్సరాల లోపు

# పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

– వార్డ్ మెంబర్ మండల సువర్ణ



**కూకట్ పల్లి,మార్చి 03 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఐదు సంవత్సరాల్లో పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని ప్రగతి నగర్ వన్ వార్డ్ మెంబర్ మండల సువర్ణ అన్నారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ బస్తీ దవాఖానలో ఆదివారం ప్రగతి నగర్ వార్డ్ మెంబర్ మండల సువర్ణ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మండల సువర్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు భాధ్యతతో అప్పుడే పుట్టిన పసి బిడ్డ నుంచి ఐదేళ్ల వయస్సు ఉన్న ప్రతి చిన్నారి వరకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, ఇది మనందరి సామాజిక బాధ్యతని, మన పిల్లల భవిష్యత్ మనపై ఉంది కనుక ఎన్ని పనులు ఉన్న సరే తలిదండ్రుల తప్పకుండా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజన, సబితా ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## యెన్కెపల్లిలో వైభవోపేతంగా ఈదులమ్మ గుడి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన





**మొయినాబాద్, మార్చ్ 3 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలం లోని యెన్కెపల్లి గ్రామంలో శ్రీ శ్రీ ఈదులమ్మ గుడి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా ఆదివారం జరిగింది. ఉదయం నుండి గ్రామంలో ఉన్న దాతల సహాయంతో గ్రామ ప్రజలు అంత తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం హెూమం, పూజ అన్నదానం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. డాక్టర్ సంగం శివకుమార్. జల్లెల శివ యాదవ్. శ్రీశైలం యాదవ్. నరేందర్. ప్రభాకర్ యాదవ్. డాక్టర్ రామచందర్. సురేష్ యాదవ్. పెండ్యాల శ్రీనివాస్. భీమ్ రెడ్డి. ఏలగని బిక్షపతి, సంగం శ్రీనివాస్. రితీష్ రెడ్డి. కుమ్మరి రాము. కావలి రమేష్. చింతల లక్ష్మయ్య. సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి ఆశీస్సులు అందరి పైన ఉండాలి

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

– హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి

– పెంజర్లలో ఘనంగా మల్లన్న జాతర

**కొత్తూరు మార్చి 03 (ప్రజా జ్యోతి)** –మల్లన్న స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని, ప్రజలను చల్లగా చూడాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో నిర్వహించిన మల్లన్న స్వామి జాతరకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి,మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి డప్పు వాయిద్యాల మధ్య ఆలయ ప్రాంగణంలోకి తీసుకెళ్ళి ప్రత్యేక పూజలు చేయించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిత్యం కొలిచే మల్లన్న స్వామి షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలను సుఖ సంతోషాలతో తులతూగేలా అభివృద్ధి పథంలో నడిపించాలని ఆ స్వామిని కోరుకున్నట్లు చెప్పారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్,మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

– కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నందిగామ, మార్చి 03 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరిక. ఆదివారం షాద్నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నందిగామ మండల పరిధిలోని చేగురు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు కంచెరాజు, అన్నారం నరసింహ, మసుల సిద్దు, మసుల కృష్ణా, నరేందర్ చారి, సుధాకర్, శివకుమార్, రాజు, ఉస్మాన్, వెంకటయ్య, అంజయ్య, ఆంజనేయులు, రాజు, శంకర్, రమేష్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మంకాల శ్రీశైలం, పస్నుల బుచ్చయ్య, ఆవుల శివశంకర్, భీమయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం తప్పనిసరి

– గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి, మార్చి 3, (ప్రజాజ్యోతి):** ఐదేళ్ల వయస్సు లోపు ఉన్న చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కల మందు వేయించాలని గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ఆదివారం గౌతం నగర్ డివిజన్ పరిధిలోని మల్లి కార్జున నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గ్రౌండ్, మిర్జాలగూడ లోని బస్తీ దావాఖానాలలో ఏర్పా టు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను ఆమె సంద ర్శించారు. ఈ సందర్భం గా చిన్నారులకు ఆమె పోలియో చుక్కల మందు వేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడు తూ.., మీ పిల్లలు భవి ష్యత్ లో అంగ వైకల్యం బారిన పడకుండా ఉండాలంటే, పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధా, వైద్య సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# పేకాడుతున్న ఎనిమిది మంది అరెస్ట్



**మొయినాబాద్, మార్చ్ 3 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలంలోని అజీజ్ నగర్ గ్రామం శివారులో వ్యవసాయ షెడ్ లో పేకాడుతున్న ఎనిమిది మందిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పేకాడుతున్నట్లు అందిన పక్కా సమాచారంతో దాడి చేసి 8 మందిని అరెస్ట్ చేశారు. వారి పేర్లు ఏ రవి. ఎస్ జి రాజు. జి మహేందర్. ఏం నాగరాజ్.వారిని అదుపులోకి తీసుకొని రూ. 47,500 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని మొయినాబాద్ పోలీసులు తెలిపారు. తర్వాత నగదుతో పాటు వారిని పిఎస్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## వసంత పురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**మల్కాజిగిరి, మార్చి 3,(ప్రజాజ్యోతి):** ఆనంద్ బాగ్ 139 డివిజన్ పరిధిలోని వసంతపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం రాత్రి ఏక గ్రీవంగా ఎన్నికున్నారు. ఈ కమిటీ ముఖ్య సలహాదారులుగా ఎం ఎస్ ఆర్. ప్రసాద్, పి.నారాయణ రెడ్డి, ఛైర్మన్ గా మురళి, అధ్యక్షుడుగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా కృపా సాగర్, కోశాధికారిగా లక్ష్మణ్ గుప్తా, చీఫ్ వైస్ ప్రెసిడెంటుగా బుచ్చయ్య ఎన్నికైనారు. వైస్ ప్రెసిడెంట్స్ గా సుదర్శన్ రావ్, జైహింద్, వలీ, జాయింట్ సెక్రటరీ లుగా అనిల్, యాదవ్ రెడ్డి, సునీల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా భిక్షపతి, మునుస్వామి, బ్రహ్మ చారి,ప్రచార కార్యదర్శు లుగా సంతోష్, రాజేశ్వర్, ప్రసన్న కుమార్, ఎగ్జిక్యూ టివ్ మెంబర్స్ గా బాల్ రెడ్డి, రఘునాథరావు, బాలరాజు, విశ్వనాథం, దయాకర్, సత్యనారాయ ణ, జనార్ధన్, ఆంజనేయు లు, ప్రతాప్ రెడ్డి, బిలర్ సత్యనారాయణ తదిత రులు ఏకగ్రీవంగా ఎన్నికై నారు. కాలనీలోని గణేష్ టెంపుల్ హాల్లో కమిటీ అద్యక్షులు రమేష్ అధ్యక్ష తన జనరల్ బాడీ సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కమిటీ ఛైర్మన్, మాజీ కౌన్సిలర్ మురళీధర్ రావు,ప్రధాన కార్యదర్శి కృపాసాగర్ లు మాట్లాడారు. వసంతపురి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు, సమస్యలను, భవిష్యత్ కార్యాచరణను వివరించారు.

## పోలియో రహిత సమాజం కోసం రెండు చుక్కలు

– డిప్యూటీ డిఎంహెచ్ఓ ధరణి కుమార్

– వైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి పర్యవేక్షణలో పల్స్ పోలియో

– మండల వ్యాప్తంగా 5,606 చిన్నారులకు పోలియో చుక్కలు



**యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):** పోలియో రహిత సమాజం కోసం ఐదేళ్ల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మిద్దామని డిప్యూటీ డిఎంహెచ్ఓ ధరణి కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి పర్యవేక్షణలో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ ధరణి కుమార్ ఆయా గ్రామాల్లో చిన్నారులకు నిర్వహిస్తున్న పల్స్ పోలియో సరళిని పరిశీలించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వారు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా నిర్దేశించిన అన్ని పోలియో కేంద్రాల్లో 5,606 చిన్నారులకు పల్స్ పోలియో వేశామని మొబైల్ టీంల ద్వారా, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాలు ఇతర అన్ని ప్రదేశాల్లో పోలియో చుక్కలు వేశారని పేర్కొన్నారు. పోలియో రహిత లక్ష్యం సాధించి పిల్లల బంగారు భవిష్యత్తును కాపాడుకుందామని అన్నారు. పిల్లలను పోలియో మహమ్మారి నుంచి కాపాడుకోవడానికి ఆరోగ్యవంతమైన జీవితం కోసం చుక్కల మందు వేయించాలన్నారు. పల్స్ పోలియోలో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి: డీసీ రాజు





**మల్కాజిగిరి, మార్చి 3, (ప్రజాజ్యోతి):** ఆస్తిపన్ను పరిష్కార వేదిక " ను సద్వినియోగం చేసుకో వాలని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజు అన్నారు. ఆది వారం మల్కాజిగిరి సర్కి ల్ కార్యాలయంలో ఏర్పా టు చేసిన "ఆస్తిపన్ను పరి ష్కార వేదిక " కార్యక్రమం లో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి 8 ఫిర్యాదు లను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆస్తి పన్ను పరిష్కార వేదిక' కార్యక్రమం ఈ నెలాఖరు వరకు ప్రతి ఆదివారం ఉ. 9:00 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. అంతే కాకుండా దీని కోసం వచ్చే ప్రజల కోసం ప్రతి ఆదివారం స్పెషల్ కౌంటర్ లు ఏర్పాటు చేస్తామన్నా రు. ఆస్తి పన్ను చెల్లింపు దారులు ఈ అవకాశాన్ని ఉపయో గించుకోవాలని సూచించా రు. పన్ను చెల్లింపు దారు లు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ ఆస్తి పన్ను సమస్యలను పరిష్కరిం చుకొని, సకాలంలో పన్నులు చెల్లించాలని ఉప కమీషనర్ రాజు కోరారు. ఈ కార్యక్రమం లో వాల్యుయేషన్ అధి కారి దయానంద్, అజ య్, సూపరింటెండెంట్ సత్యనారాయణ, నర్సిం హారెడ్డి, ఇన్స్పెక్టర్లు సత్తి బాబు తదితరులు పాల్గొ న్నారు.

### ఆరోగ్యవంతమైన సమాజం కోసం

## సహా కరించండి: కార్పొరేటర్ సునితయాదవ్

**మౌలాలి, మార్చి 3, (ప్రజాజ్యోతి):** పోలియో రహిత, ఆరోగ్యవంతమైన సమాజం కోసం భారత ప్రభుత్వం కృషి చేస్తుందని దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందిం చాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునితయాదవ్ అన్నారు. ఆదివారం మౌలాలి పీ హెచ్ సెంటర్లో డాక్టర్ రిషిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని ఆమె సందర్శించారు. చిన్నారు లకు పోలియో చుక్కల మందు వేసి ఈ కార్యక్ర మాన్ని ఆమె ప్రారంభిం చారు. అనంతరం కార్పొ రేటర్ గున్నాల సునిత చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ... భవిష్య త్తులో మీ చిన్నారులు అంగ వైకల్యం బారిన పడకుండా ఉండాలంటే, వారికి చిన్నప్పుడే పోలి యో చుక్కల మందు వేయించాలని సూచిం చారు. ముఖ్యంగా 0 నుండి 5 సంవత్సరాలు వయస్సు లోపున్న పిల్లందరికి, తల్లిదండ్రులు విధిగా పోలియో డ్రాప్స్ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రిషిత, బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు అనిపెద్ది సాయిబాబు, కార్యదర్శి శివగౌడ్, వైద్య సిబ్బంది, స్టాఫ్ నర్స్ లు , అంగన్వాడీ టీచర్లు, రిసోర్స్ పర్సన్ (ఆర్పే)లు తదితరులు పాల్గొన్నారు.



# చుక్కల మందుకు చక్కటి స్పందన



మౌలాలి, మార్చి 3, (ప్రజాజ్యోతి): మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో ఆదివారం స్థానిక కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన 'పల్స్ పోలియో' కార్యక్రమానికి స్థానికుల నుంచి చక్కటి స్పందన లభించింది. ఈ కేంద్రాన్ని స్థానికుడు, బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి వైద్య సిబ్బందితో కలిసి ఐదేళ్ల లోపు ఉన్న చిన్న పిల్లలకు పోలియో చుక్కల మందును వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీ పిల్లలు భవిష్యత్తులో పోలియో బారిన పడకుండా ఉండాలంటే ఐదేళ్ల లోపు ఉన్న పిల్లల కు, తల్లిదండ్రులు పోలి యో చుక్కల మందు వేయించడం తప్పని సరి అన్నారు.

## చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కల మందు వేయించండి: పోతుల వినోద్ యాదవ్



మౌలాలి, మార్చి 3, (ప్రజాజ్యోతి): నిండు జీవితానికి ఐదేళ్లలోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కల మందు వేయించాలని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. ఆదివారం మౌలాలి లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రి,ఆర్టీసి కాలనీ లలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను ఆయన సందర్శించారు. చిన్నారు లకు పోలియో డ్రాప్స్ వేసి ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంత రం వినోద్ యాదవ్ మాట్లాడుతూ...పోలియో రహిత సమాజ స్థాపన కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి కి ప్రతి ఒక్క రూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మూడు రోజుల పాటు కొనసాగుతోంద న్నారు. ఈ అవకాశాన్ని తల్లి దండ్రులు సద్వి ని యోగం చేసుకుని తమ చిన్నారులకు చిన్న వృద్ధే పోలియో డ్రాప్స్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కె. నరసింహ, జగదీష్ పటేల్, చంద్ర కాంత్, మల్లేష్, అరుణ్, భాగ్యరాణి, వైద్య సిబ్బం ది, ఆర్ పీలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## 'ఈటెల రాజేందర్'కు ఎంపీ టికెట్ దక్కడంతో
# మల్కాజిగిరి, మౌలాలిలో బీజేపీ శ్రేణుల హర్షం





మల్కాజిగిరి , మార్చి 3, (ప్రజాజ్యోతి): బీజేపీ అధిష్ఠానం ఈసారి మల్కాజిగిరి ఎంపీ టిక్కెట్ ను మాజీమంత్రి ఈటెల రాజేందర్ కు కేటాయించడంతో ఆదివారం మల్కాజిగిరి చౌరస్తా, మౌలాలి కమాన్ చౌరస్తాలలో బిజెపి కార్పొరేటర్లు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, స్వీట్లు తినిపించుకొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీకె మహేష్ ముదిరాజ్, మల్కాజిగిరి, మౌలాలి డివిజన్ ల కార్పొరేటర్లు వి. శ్రవణకుమార్, గున్నాల సునిత శేఖర్‌యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు,సీనియర్ నాయకులు మేకల మోహన్ యాదవ్, మడిపడిగ జగదీష్ గౌడ్, గణేష్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్,సునిల్ యాదవ్ తదితరులు ఈ సంబురాల్లో పాల్గొని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీనియర్ నేత, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ సేవలను గుర్తించి బీసీ వర్గాలకు బిజెపి అధిష్ఠానం విశేష ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఈటెల రాజేందర్ కు మల్కాజిగిరి ఎంపీ టిక్కెట్ కేటాయిం చడంతో పార్టీ శ్రేణుల్లో, ముఖ్యంగా బీసీ వర్గాలు ఎన లేని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై గళం విప్పి రాజీ లేని పోరాటం చేసే సత్తా ఉన్న ప్రజా నాయకుడు, తెలంగాణ ఉద్యమ పోరాట వీరుడు ఈటెల రాజేందర్ అన్నారు. ఈ దఫా మల్కాజిగిరి ప్రజలు బీజేపీ కి పట్టం కట్టబోతు న్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజేందర్ కు మల్కాజిగిరి ఎంపీ టిక్కెట్ ఇచ్చి, మరో మారు అవకాశం ఇచ్చి నందుకు బిజెపి అధిష్ఠా నానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బిజెపి నాయకులు, ఈటెల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి, పూలబొకే అందచేసి, హార్థిక శు భాకాంక్షలు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి పై ప్రవీణ్ కుమార్ గౌడ్ రాజీనామా

– కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం



తాండూర్ మార్చ్ 3 ప్రజా జ్యోతి : - తాండూరు మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పై ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆదివారం రోజు తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పార్టీలో తగిన ప్రాధాన్యత లేక పోవడంతోనే పార్టీ పదవి నుండి తప్పుకుంటూ, పార్టీ సభ్యత్వం తో పాటు పదవికి రాజీనామా చేసి జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు మెతుకు ఆనంద్ కుమార్ కు ప్యాక్స్ ద్వారా తన రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇట్టి రాజీనామాలో ఎవరి ఒత్తిడి లేకుండా తన ఇష్టపూర్వకంగానే బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు చెప్పారు. తదుపరి భవిష్యత్ ప్రణాళిక ప్రకటిస్తానని వివరించారు.

# పోలియో నివారణే ప్రభుత్వ లక్ష్యం

– తాండూర్లో 95 శాతం పోలియో చుక్కల పంపిణీ

– వివరాలు వెల్లడించిన జిన్గుర్తి ఆసుపత్రి డాక్టర్ మహమ్మద్ రషీద్



తాండూర్ మార్చ్ 3 ప్రజా జ్యోతి :- చిన్నారుల లో పోలియో బారిన పడకుండా నివారించడం కోసమే ప్రభుత్వం పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జినుగూర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మహమ్మద్ రషీద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జినుగూర్తి పరిధిలో గల పల్లె దవాఖానాల ఇన్చార్జి డాక్టర్లు ఝాన్సీ, శ్రీలక్ష్మి,, సిబ్బంది నర్మదా పుష్పమ్మ రేణుక శ్రీదేవి, కల్పనా వినోద్ లతో పాటు ఆశ కార్యకర్తలు అంగన్వాడి టీచర్ల సహకారంతో మండలంలోని అన్ని కేంద్రాలలో పోలియో చుక్కల పంపిణీ విజయవంతమైందన్నారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులు మొత్తం 4485 మంది చిన్నారులు ఉండగా 4261 మంది చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ జరిగిందన్నారు. 95 శాతం మేరకు లక్ష్యం నెరవేరిందన్నారు. మిగతా ఐదు శాతం కూడా పోలియో చుక్కల పంపిణీ చేసేందుకు మరుసటి రోజు అవగాహన కల్పించి పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. అనంతరం ,అంతారం పల్లె దవఖాన డాక్టర్ ఝాన్సీ మాట్లాడుతూ అంతారం కేంద్రం మరిదిలోని అంతారం దస్తగిరి పేట, ఖాన్జాపూర్, బిజ్వార్,అంతారం తండా, గ్రామాలలో 392 మంది చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ జరిగిందన్నారు. అలాగే గౌతాపూర్ గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎంపిటిసి సాయి రెడ్డి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో అంతారం ఎంపీటీసీ శాంతయ్య, గౌతాపూర్ ఎంపీటీసీ సాయి-ఎరెడ్డి,ఎల్మకన్న కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ పెంట నర్సిములు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ప్రకాశం, ఆశా కార్యకర్తలు మంగమ్మ అపురూప అపురూప అంగన్వాడీ టీచర్లు జయశీల అంజమ్మ, మొగులయ్య, నక్కల రాజు,తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మైల్వార్ గ్రామస్థులు



బషీరాబాద్ మార్చి3ప్రజా జ్యోతి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని మైల్వార్ గ్రామస్తులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైల్వార్ గ్రామానికి మీసేవ తో పాటు శాశ్వత ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీఎస్పీ నిర్వాహకుడు శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో నవాంద్గి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,బషీరాబాద్ మండలం యూత్ జనరల్ సెక్రెటరీ శ్రీహరి, నాయకులు దానం సాయిలు, నాగేష్, మున్నూరు వినోద్, విజయ్, యశ్వంత్, సదానందం తదితరులు ఉన్నారు.

## చిన్నారులలో అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పల్స్ పోలియో



**పరిగి, మార్చి 03: (ప్రజా జ్యోతి)** పరిగి మున్సిపల్ పరిధిలో ని 13,14 వార్డు లలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించి పోలియో ను సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని 14 వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి అన్నారు. సోమవారం నుండి ఇంటింటికి పల్స్ పోలియో కార్యక్రమం వుంటుందని, ఎవరైనన తమ చిన్నారులకు ఇంకా పోలియో చుక్కలు మందు వేయించని వారు వుంటే తమ ఇంటి వద్దకు ఆంగన్వాడి సిబ్బంది లేదా ఆశ వర్కర్ వచ్చినప్పుడు పోలియో చుక్కలు వేయించుకోవాలని ఈ సందర్భంగా కౌన్సిలర్లు తెలియజేసారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**పరిగి, మార్చి 03: (ప్రజా జ్యోతి)** పరిగి మున్సిపల్ పరిధిలో రెండవ వార్డ్ ఇంద్రనగర్ కాలనీకి చెందిన ఈడ్గి ఆంజనేయులు అనారోగ్యంతో ఆదివారం మ-రణించారు. ఈ విషయం పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డికి తెలియడంతో వారి ఆదేశాల మేరకు అంత్యక్రియలకు నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయంను వార్డు కౌన్సిలర్ అర్చన రవికుమార్ అందజేశారు. బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, చిన్న, నరేష్, గణేష్, రాజు, నరేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నుండి పరిమళించిన విద్యా కుసుమం



**పరిగి, మార్చి 03: (ప్రజా జ్యోతి)** తల్లిదండ్రులు మట్టిని నమ్ముకుంటే బిడ్డ చదువుని నమ్ముకున్నాడు రెక్కల కష్టంతో వ్యవసాయ సేద్యంలో నిమగ్నమైన కుటుంబం చదువవనే సేద్యంలో విజ్ఞానాన్ని అందిపుచుకొని ప్రతిభను చాటుతూ ప్రస్తుత ఇంతటి పోటీ పరీక్షలొను తన ప్రతిభతొ సత్తా చాటాడు ఓ య-ువకుడు వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండలం, చెరువు ముందు తాండాకు చెందిన నెమ్య నాయక్ కుమారుడు అనిల్ కుమార్ ఒకే సారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అందరిని అశ్చర్య పరిచాడు. గతంలోను దేశ వ్యాప్తంగా నిర్వహించే నిట్ (నేషనల్ ఏలిజబుల్ టెస్ట్) లోను ప్రతిభ చాటాడు. ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన సంక్షేమ గురుకుల ఫలితాలొ పిజిటి (సోషల్) టిజిటి (సోషల్) లొ ఉద్యోగాలు సాధించాడు. చిన్నపటి నుండి క్రమశిక్షణ తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవభావం సమాజం పట్ల తపన కల్గిన వ్యక్తి అని పలువురు అభినందిస్తున్నారు.

## భార్య మీద అనుమానంతో కర్రతో దాడి చేసిన భర్త

– మృతి చెందిన భార్య



**పరిగి, మార్చి 03: (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దేవనోని గూడెంలో దారుణం జరిగింది. భార్యపై అనుమానంతో ఆమెను కర్రతో చితకబాది భర్త ప్రవీణ్ హత్య చేశాడు. పరిగి మండలం రుకుంపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కు పూడూరు మండలం దేవనోని గూడెం కు చెందిన ప్రమీల తో 11 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వీరికి ఇద్దరు పిల్లలు వున్నారు. ప్రవీణ్ గత కొన్ని రోజుల నుండి భార్య పై అక్రమ సంబంధం అనే అనుమానంతో వేధించడం మ్మొదలు పెట్టాడు. అదే క్రమంలో శనివారం మధ్యాహ్నం పొలం దగ్గర గొడవపడి కర్రతో ప్రమీలను కొట్టడంతో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో ప్రమీలను వికారాబాద్ జిల్లా ఆసుపత్రి లో చేర్పించారు. చికిత్స పొందుతూ ప్రమీల మృతి చెందింది. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు చేన్గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

## రెండు పోలియో చుక్కలు చిన్న పిల్లలకు చాలా ముఖ్యమైనవి



**బషీరాబాద్ మార్చి 3 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో ఆదివారం రోజు గ్రామ పంచాయతీ కార్యాలయం లో0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది ఈ సందర్భంలో ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, రేణుక , మాట్లాడుతూ చిన్న పిల్లలకు రెండు పోలియో చుక్కలు చాలా ముఖ్యమని అన్నారు, కాబట్టి గ్రామంలో చిన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పకుండా వేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో అశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 87938 చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది

– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి03(ప్రజా జ్యోతి):** జిల్లాలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రామయ్య గూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంను పల్వాన్ కుమార్ చేతుల మీదుగా చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 545 పోలియో బూత్ ల ద్వారా 87938 ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు 93 శాతం పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. మరో రెండు రోజుల పాటు ఆరోగ్య సిబ్బంది గృహ సందర్శన చేసి పోలియో చుక్కలు వేసుకోకుండా తప్పిన 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేస్తారని అమ్నారు. తల్లితండ్రులు చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుకు పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

### ఘనంగా ఛత్రపతి శివాజీ, స్వామి

## వివేకానంద, పండుగ సాయన్న విగ్రహాల ఆవిష్కరణ





**దోమ, మార్చి 3 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్,విగ్రహాన్ని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ ఆవిష్కరించారు. అదేవిధంగా స్వామి వివేకానందుని విగ్రహాన్ని చేవెళ్ళ మాజీ పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా తెలంగాణా రాబిన్ హుడ్ (ముదిరాజు ముద్దుబిడ్డ) పండుగ సాయన్న విగ్రహాన్ని జాతీయ మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కళాకారుల నృత్యాలతో చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కొండా మాట్లాడుతూ ఈ మహానుభావులు పేద ప్రజలకు నాడు ఎంతో సేవ చేసారు,మనం కూడా వారిని స్ఫూర్తి గా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. వీరితో పాటు ఈ కార్యక్రమానికి వచ్చిన నాయకులు అందరూ కూడా తమ అమూల్యమైన సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షుడు గా మాజీ సర్పంచ్ కేశవులు,వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు రామకృష్ణ ధనేశ్వర్,డాక్టర్ల సంఘము అధ్యక్షుడు జగన్మోహన్,కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ,కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి,పరిగి తాలుకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రిటైర్డ్ సిఐ రామస్వామి,కాంగ్రెస్ నాయకులు హనుమంతు ముదిరాజ్,వివిధ జిల్లాల నుండి వచ్చిన ముదిరాజు నాయకులు,బిజెపి నాయకులు మారుతి కిరణ్ బూనేటి,కరణం ప్రహ్లాద్ రావ్, దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,రమేష్, ముదిరాజు నాయకులు, గోవర్ధన్, సత్యనారాయణ, ల గౌకు, ఆనంద్, లింగయ్య, షబ్బీర్, రవి, చంద్రకాంత్, ఖద్దీర్, సత్యయ్య, రామలింగం, దోమ నర్సింలు, శివ, రాఘవేందర్, మోత్కూర్ గ్రామస్తులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.